**విజయవాడ నగర పోలీసు కమిషనర్ వారి కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ:14.10.2021**

**శ్రీ దుర్గ మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం వారిచే కృష్ణా నదిలో శ్రీ దుర్గమ్మ వారి తెప్పోత్సవం సందర్భముగా ట్రాఫిక్ మళ్ళింపులు**

ది: 15.10.2021 తేది సాయంత్రము 5 గంటలకు **శ్రీ దుర్గ మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం వారిచే కృష్ణా నదిలో శ్రీ దుర్గమ్మ వారి తెప్పోత్సవం సందర్భముగా** దుర్గా ఘాట్ మరియు ప్రకాశం బ్యారేజి ప్రరిసర ప్రాంతములలో ట్రాఫిక్ మళ్ళింపులు ఈ క్రింది విధముగా చేయబడినవి, విజయవాడ నగర ప్రజలు పై మళ్ళింపులు తెలుసుకొని సదరు విషయముల యందు అవగాహన కలిగి పోలీసు వారికి సహకరించవలసిందిగా కోరడమైనది.

**సాయంత్రము 5 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ట్రాఫిక్ మళ్ళింపులు**

పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ నుండి హైదరాబాదు, తిరువూరు, జగ్గయ్యపేట వెళ్ళవలసిన ఆర్.టి.సి. బస్సులు కనకదుర్గా ఫ్లై ఓవర్ పై అనుమతించబడవు

కుమ్మరిపాలెం వైపు నుండి ఘాట్ రోడ్డు మీదుగా కాళేశ్వరరావు మార్కెట్ మరియు కాళేశ్వరరావు మార్కెట్ నుండి కుమ్మరిపాలెం వైపుకు ఏ విధమైన వాహనములు అనుమతించబడవు. కుమ్మరిపాలెం నుంచి వచ్చు కార్లు, ద్విచక్ర వాహనములను సితారా వైపునుండి చిట్టినగర్ వైపుకు మళ్ళించబడును.

తాడేపల్లి వైపు నుండి ప్రకాశం బ్యారేజి మీదుగా విజయవాడ వైపుకు మరియు విజయవాడ వైపు నుండి తాడేపల్లి వైపుకు వాహనములు రాకపోకలను పరిస్థితులకు అణుగుణంగా నియంత్రించబడును.

పి.సి.ఆర్ వైపు నుండి వినాయక గుడి వైపుకు ఫ్లై ఓవర్ మీదుగా ఎటువంటి వాహనములు అనుమతించబడవు

దుర్గమ్మ అమ్మవారి తెప్పోత్సవము జరుగు సమయములలో భక్తులు /ప్రజలు మరియు వాహనముల రాకపోకలు కనక దుర్గా ఫ్లై ఓవర్ పై అనుమతించబడవు

**ది.15.10.2021 సాయంత్రము 5 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ఆర్.టి.సి. సిటీ బస్సుల రాకపోకల మళ్లింపులు:**

- పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ నుండి హైదరాబాదు, తిరువూరు, జగ్గయ్యపేట వెళ్ళవలసిన ఆర్.టి.సి. బస్సులు పి.సి.ఆర్ – ఆర్.టి.సి. వై జంక్షను – ఏలూరు రోడ్డు-చల్లపల్లి బంగ్లా – ఏలూరు లాకులు – జి.యస్.రాజు రోడ్డు – బుడమేరు వంతెన-సింగ్ నగర్ ఫ్లైఓవేర్ మీదుగా – పైపుల రోడ్డు-వై.వి.రావు ఎస్టేట్ – సి.వి.ఆర్ ఫ్లై ఓవర్ మీదుగా – కబేళా సెంటరు – సితారా సెంటరు – గొల్లపూడి బైపాస్ మీదుగా ఇబ్రహీంపట్నం వైపు వెళ్ళవలయును.

- పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ నుండి ఇబ్రహింపట్నం వెళ్ళవలసిన ఆర్.టి.సి. సిటీ బస్సులు మరియు ఇతర వాహనములు పి.సి.ఆర్ – లో బ్రిడ్జి – కాళేశ్వరరావు మార్కెట్ – బి.ఆర్.పి రోడ్డు-పంజా సెంటరు – వి.జి.చౌకు – చిట్టినగర్ – సొరంగం నుండి మీదుగా – సితారా సెంటరు – గొల్లపూడి బైపాస్ మీదుగా ఇబ్రహీంపట్నం వైపు వెళ్ళవలయును
- ఇబ్రహింపట్నం వైపు నుండి పి.యన్.బి.యస్ కు వెళ్ళవలసిన ఆర్.టి.సి. సిటీ బస్సులు గొల్లపూడి వై జంక్షను నుండి గొల్లపూడి బై పాస్ రోడ్డులోకి మళ్ళించి - సితార సెంటరు –కబేళా సెంటరు – సి.వి.ఆర్.ఫ్లైఓవేర్ – చిట్టినగర్ - పంజా సెంటరు - కాళేశ్వరరావు మార్కెట్ లో బ్రిడ్జి - పి.సి.ఆర్ మీదుగా –పి.యన్.బి.యస్.సిటీ బస్ స్టేషన్ కు వెళ్ళవలయును
- ప్రకాశం బ్యారేజి వద్ద భక్తుల రద్దీ ఏర్పడినపుడు, గుంటూరు జిల్లా తాడేపల్లి వైపు నుండి మరియు విజయవాడ వైపు నుండి తాడేపల్లి వెళ్ళు వాహనములను పరిస్థిలకు అనుగుణంగా వాహనములను కనకదుర్గమ్మ వారధి వైపుకు మళ్లించబడును

కావున వాహన దారులు మరియు విజయవాడ నగర ప్రజలు పై ట్రాఫిక్ మళ్ళింపులు గమనించి వారి గమ్యస్థానములకు చేరుకోవలసినదిగా మనవి.

---xx---